# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 14 జులై, 2024 | పేజీలు : 6


## శ్రీ విద్యానికేతన్ హై స్కూల్ లో ఆషాడ బోనాలు




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో శనివారం రోజు ఆషాడమాస బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు.అనంతరం విద్యార్థులు పోతురాజుల విన్యాసాలతో ఎంతగానో ఆకట్టుకున్నారు.అనంతరం నెత్తిన బోనమెత్తిన చిన్నారులతో పట్టణంలో ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్యాంప్రకాష్ విద్యార్థులకు ఆషాడ మాస బోనాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# సిడిపిఓపై చర్యలకు జాప్యమేల...?

- స్నేహితురాలే విచారణ అధికారి...? నిజాలు బయటకు వచ్చినా...!?
- నివేదిక అందినా.. చర్యలు శూన్యం...!
- కలెక్టరేట్‌లో విచారణ నివేదిక...!

**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** ఖానాపూర్ ఐసిడిఎస్ సిడిపిఓ పై గతంలో ఆరోపణలు,అక్రమాలపై ఖానాపూర్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున చర్యలు తీసుకోవాలని అంగన్వాడీలు,పలు రాజకీయ నాయకులు ధర్నాలు,డిమాండ్లు చేసిన విషయం విధితమే.పలువురు జర్నలిస్టులపై నిరాధార ఆరోపణలు చేసిందంటూ పలువురు విలేకరులు జిల్లా కలెక్టరేట్,జిల్లా ఎస్పీ కార్యాలయంలో చర్యలు తీసుకోవాలని వినతి పత్రాలు సమర్పించిన విషయం తెలిసిందే.ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ సదరు ఐసిడిఎస్ సిడిపిఓ పై వచ్చిన ఆరోపణలకు విచారణ చేయాల్సిందిగా నిర్మల్ ఐసిడిఎస్ ఇంచార్జ్ అధికారి ఖానాపూర్ ఐసిడిఎస్ సిడిపిఓ పై విచారణ పూర్తి చేసి నివేదికను సైతం జిల్లా కలెక్టర్ కు అందించినట్లు సమాచారం.నివేదిక అందినప్పటికీ జిల్లా కలెక్టర్ సదరు సిడిపిఓ పై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది.

### సిడిపిఓఐ చర్యలకు జాప్యం...?

అంగన్వాడీ కార్యకర్తలను వేధిస్తూ డబ్బులు వసూలు




చేసిందనే ఆరోపణలపై, వివిధ పత్రికలలో కథనాలు ప్రచురితం చేసిన సందర్భంలో జర్నలిస్టు లకు లేని పోని నిందలు చేసిన సదరు సిడిపిఓ పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు విన్నవించగా జిల్లా ఇన్చార్జి ఐసిడిఎస్ అధికారితో విచారణ చేపట్టారు.విచారణ అనంతరం సదరు సిడిపిఓ కు సంబంధించిన నివేదికను జిల్లా కలెక్టర్కు సమర్పించగా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.సదరు సిడీపీఓ ను రక్షించడానికి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని పలు రాజకీయ పార్టీ నాయకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి సీడీపీఓ పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### స్నేహితురాలే విచారణ అధికారి...? నిజాలు బయటకు వచ్చినా...!?

ఖానాపూర్ సిడిపిఓ పై విచారణ అధికారిగా స్నేహితురాలే.. కావడం నిజాలు నిర్భయంగా బయటికి తీసినా..?అనుమానాలు కూడా లేకపోలేదు.ఇద్దరు సిడిపిఓలే కానీ నిర్మల్ జిల్లా ఇన్చార్జి డిడబ్ల్యూఓ అధికారిగా నిర్మల్ సిడిపిఓ కు అవకాశం రావడం,స్నేహితురాలు అవినీతికి పాల్పడడం.దీనితో కింది స్థాయి ఉద్యోగుల పై ఒత్తిడి ఎలా ఉంటుందో ఊహిస్తేనే తెలుస్తుంది.ఏ మేరకు న్యాయం జరుగుతుందో చూడాలి.ఖానాపూర్ సిడిపిఓగా సరిత,నిర్మల్ సిడిపిఓ నాగమణి కలిసి పని చేస్తున్న అధికారులే..ఇలా అయితే అంగన్వాడి టీచర్లకు న్యాయం ఎలా జరుగుతుందోన్నని,ఇప్పటికే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి.స్నేహితురాలకు న్యాయం చేస్తుందా...? క్రిందిసాయి అంగన్వాడి టీచరకు అన్యాయం చేస్తుందా అనేది నివేదిక బయటపెట్టే వరకు తెలయదు..అప్పటివరకు వేచి చూడాల్సిందే.

# బొమ్మ అదిరింది.. సంపాదన దొరికింది

- పెన్సిల్ స్కేట్ వేస్తూ ఆకట్టుకుంటూ
- యువతకు ఆదర్శంగా నిలుస్తూ
- 15 నిమిషాల్లో అచ్చంగా మీలాగే




**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** సమయం సమయం దొరికితే ఎలా టైం పాస్ చేద్దామని చూసే యువతకు ఎంతో ఆదర్శంగా నిలుస్తున్నారు ఈ యువకుడు. పెన్సిల్ స్కెట్ వేస్తూ 15 నిమిషాల్లో బొమ్మ గీస్తూ అందరినీ ఆకట్టుకుంటున్నారు. పోచయ్య ఉద్యోగం లేదని, ఎవరు సపోర్ట్ చేయడం లేదని ఏవేవో సాకులు చెబుతూ ఉండే యువతకు ఈ యువకుడే స్ఫూర్తి. శనివారం ఉదయం 6 గంటలకు డిఎస్ఎ మైదానంలో ప్రజాపక్షం ప్రతినిధి కెమెరా క్లిక్‌మనిపించింది. వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా రాయికల్‌కు చెందిన పోచయ్య ఫైన్ ఆర్ట్ పూర్తి చేశాడు. చదువుకుంటూనే కుటుంబానికి చేదోడు, వాదోడుగా నిలిచేందుకు తాను నేర్చుకున్న కళను తాను కన్న కలల కోసం కృషి చేస్తున్నారు. జగిత్యాల జిల్లా నుంచి నిజామాబాద్‌కు వాల్ పెయింటింగ్ వేయటానికి శుక్రవారం రాగా పని పూర్తి చేసుకున్న పోచయ్యకు శనివారం ఉదయం ట్రైన్ 11 గంటలకు ఉండటంతో ఇలా తనకున్న కళను ప్రదర్శిస్తూనే తనను తాను ప్రమోట్ చేసుకుంటూనే పెన్సిల్ స్కెట్ వేస్తూ సంపాదిస్తున్నానని చెబుతున్నారు. కాగా వాట్సప్ ద్వారా ఫొటోస్ పంపిన కోరియర్ ద్వారా ఇక్కడికి వచ్చినప్పుడు స్కెట్ వేసి తీసుకవస్తానని చెబుతున్నారు. నిజామాబాద్‌లో చాలా మంది వాకింగ్‌కు వచ్చిన వారు వారి పిల్లల, వారికి ఇష్టమైన వారిని పెన్సిల్ స్కెట్ గీయించుకుంటున్నారని ఆదరణ బాగుందని ఇక్కడికి పని మీద వచ్చినప్పుడు డిఎస్ఎ మైదానంలో పాలిటెక్నిక్ వద్ద అందుబాటులో ఉంటానని, వాట్సప్ ద్వారా అడిగిన వారికి స్కెచ్ గీసి ఇస్తానని, ఆర్ట్‌ను బట్టి డబ్బులు తీసుకుంటామని చెబుతున్నారు. హైపర్ రియాలిస్టిక్ ఒక రోజులో, న్యాచురల్ ఆర్ట్ 15 రోజుల్లో కలర్ ఆర్ట్ న్యాచురల్ ఆర్థ గంటలో హైపర్ రియాలిస్టిక్ రెండు రోజులలో వేస్తానని చెబుతున్నారు.

## మొక్కలు నాటిన సిఐ

**ప్రజాపక్షం / చందుర్తి :** వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా చందుర్తి పోలీస్ స్టేషన్‌లో సిఐ వెంకటేశ్వర్లు శనివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా చందుర్తి పోలీస్ స్టేషన్ ఆవరణలో దాదాపు 200 మొక్కలు నాటామన్నారు. వీటిలో పండ్ల మొక్కలు, పూల మొక్కలు ఉన్నాయని, వాటి సంరక్షణ పూర్తి బాధ్యత పోలీస్ సిబ్బంది చూసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

భావితరాలకు మనమిచ్చే విలువైన ఆస్తి కాలుష్య రహిత సమాజం

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** జిల్లాలోని ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన వన మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హజరై మొక్కలు నాటిన జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్, స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెట్లను పెంచడం ప్రభుత్వ బాధ్యతగా చూడకుండా ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా చూసినప్పుడే భావితరాలకు మంచి కాలుష్య రహిత సమాజాన్ని అందిస్తామని, వివిధ ఫ్యాక్టరీల ద్వారా, మనుషుల ద్వారా వెలువడే కార్బన్‌డైఆక్సైడ్‌లను చెట్లు పీల్చుకుని ఆక్సిజన్ మనకు అందిస్తాయి. కాబట్టి చెట్లను పెంచడం ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని, భూమండలంపై పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రాణ వాయువు అయిన ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు వర్షాలు పడేందుకు, విపత్తుల సమయంలో చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయని, భూమి మీద పశుపక్ష్యాదులు నివాసం చెట్లే అని, మానవ జీవన విధానంలో చెట్ల పాత్ర ఎంతో ముడిపడి ఉందని, స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేయడం గురించి మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్కను కాపాడవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని సూచించారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ యొక్క వనమహోత్సవం కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నేతృత్వంలో నిర్వహిస్తూ సమాజానికి కాలుష్య రహిత వాతావరణం అందించడంలో పోలీస్



శాఖ చేస్తున్న కృషిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చెట్లను మానవాళి అవసరాల కోసం నరికివేయడం అందుకు అనుగుణంగా మొక్కల పెంపకం చేపట్టకపోవడం కారణంగా ఈ రకమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయని, అందువల్ల ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, మొక్కలు మానవ జీవ కోటికి ప్రాణాధారము అని భూభాగంలో జీవ కోటికి అత్యంత అవసరమైన వాటిలో మొక్కలు ప్రధానమైనవని, ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా నాటిన మొక్కలను ఖచ్చితంగా రక్షించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ పి. చంద్రశేఖర్ రెడ్డి, సిఐ మొగిలి, ఎస్సై శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కంకర పోశారు.... రోడ్డు వేయడం మరిచారు

**ప్రజాపక్షం/ బెల్లంపల్లి :** నెన్నెల మండలంలో జెండా వెంకటాపూర్ గ్రామం నుంచి చిత్తాపూర్ వైపు వెళ్లే రహదారికి బిటి రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా రోడ్డుపై కంకర రాళ్ళను పోశారు. కంకరరాళ్లను పోసి దాదాపు నాలుగు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు బిటి రోడ్డుకు సంబంధించి నిర్మాణ పనులు ప్రారంభించలేదు. దీంతో అటువైపుగా వాహనదారులు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం కావడంతో రోడ్డుపైన పోసిన కంకర బయటకు వచ్చి అక్కడక్కడ గుంతలుగా మారి వర్షపు నీరు నిలుస్తుంది. వాహనాలపై వెళ్ళే వారు ఆ గుంతలను సరిపోల్చక ప్రయాణిస్తుండటంతో ప్రమాదాలు జరిగి వాహనదారులు గాయాలపాలవుతున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మరమత్తు పనులు చేపట్టి రోడ్డు నిర్మాణం చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.



## రూ.2.50లక్షల ఎల్‌ఒసి అందజేత



ప్రజాపక్షం/ ముత్తారం : ముత్తారం మండలం లోని మైదబండ గ్రామానికి చెందిన బియ్యాని కృష్ణ స్వామి వెన్నునొప్పితో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, వైద్య ఖర్చులకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా ఎల్‌ఒసికి దరఖాస్తు చేసుకున్నారు. కాగా ప్రభుత్వం నుంచి 2.50లక్షల ఎల్‌ఓసి మంజూరు కాగా, మంత్రి శ్రీధరాబాబు వ్యక్తిగత సహాయకుడు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితుని కుటుంబ సభ్యులకు ఎల్‌ఓసి అందజేశారు. ప్రభుత్వం ద్వారా వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందించిన మంత్రి శ్రీధర్ బాబుకు ఈ సందర్భంగా బియ్యాని కృష్ణ స్వామి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : రామగుండం పోలీస్ స్టేషన్ పరిధి ప్రాంతంలో డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేసినట్టు టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ ఎస్సై రవి ప్రసాద్ మాట్లాడుతూ రామగుండం పోలీస్ స్టేషన్ పరిధిలో తమకున్న సమాచారం మేరకు రైడ్ చేయగా 07 గురు వ్యక్తులు డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతూ పట్టుపడ్డారని, వారి వద్ద నుండి రూ.17,200 నగదు, 04 మొబైల్స్, 02 బైక్‌లు, 01 ఆటో ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. మిగతా ఇద్దరూ పరారీలో ఉన్నట్లు తెలిపారు. పట్టుబడిన వ్యక్తులను మరియు స్వాధీనం చేసుకున్న నగదు, సెల్‌ఫోన్లు, ద్విచక్ర వాహనం, ఆటో మరియు పేక ముక్కలను తదుపరి విచారణ నిమిత్తం రామగుండం పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగిందని, ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ రాజేందర్, మహేందర్, కానిస్టేబుల్ ప్రకాష్, అఖిల్, మల్లేష్, రాజేందర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి సిఐకి ఘన సన్మానం

ప్రజాపక్షం /రామగిరి : జగిత్యాల జిల్లా మెట్‌పల్లి సీఐ గా విధులలో చేరిన ఏ.నిరంజన్ రెడ్డిని శనివారం సీనియర్ జర్నలిస్టు పీవీరావు, చిందం రమేష్ లు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం శాలువతో పూల మాలలతో ఘనంగా సిఐ నిరంజన్ రెడ్డి ని సన్మానించారు.



# కాంట్రాక్టర్ శ్రీనివాసరెడ్డికి న్యాయం చేయాలి

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : సింగరేణిలో ఆన్‌లైన్ టెండర్ ద్వారా వచ్చిన పనులను గోదావరిఖనికి చెంది న శ్రీనివాస్ రెడ్డి సింగరేణి కాంట్రాక్టర్ శ్రీరాంపూర్‌లో పనులు చేస్తుండగా శ్రీరాంపూర్‌కు చెందిన తోటి కాం ట్రాక్టర్‌లు పనులను అడ్డుకుంటూ భౌతికదాడులకు పాల్పడుతూ వేధింపులకు గురి చేయడం వల్ల గోదావరిఖనికి చెందిన కొలిపాక శ్రీనివాస్ రెడ్డి అనే కాంట్రాక్టర్ మృతి చెందాడని, అతని మరణానికి కారకులైన శ్రీరాంపూర్‌కు చెందిన సింగరేణి కాంట్రాక్టర్లపై, స్థానిక సిం గరేణి అధికారులపై సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని, అతని కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియాను సింగరేణి నుంచి కాంట్రాక్టర్ల నుండి ఇప్పించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అ ధ్యక్షులు మద్దెల దినేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.గోదావరిఖనికి చెందిన శ్రీనివాస్ రెడ్డి బ్రతుకు తెరువు కోసం సింగరేణిలో కాంట్రాక్టుగా నమోదై పలు పనులను ఆన్ లైన్ టెండర్ ద్వారా దక్కించుకొని పనులను నిర్వహిస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడని, శ్రీరాంపూర్‌లో పనులు చేస్తుండగా శ్రీరాంపూర్‌కు చెందిన తోటి కాంట్రాక్టర్లు శ్రీనివాస్ రెడ్డి ని ఇక్కడ ప నులను ఎట్లా చేస్తావని, ఇది మాకు సంబంధించిన ఏరియా అంటూ పనులను అడ్డుకుంటూ భౌతికదాడులకు, పని ముట్లను గుంజుకుని వేధింపులకు గురి చేయడం వల్ల అతను మానసిక ఒత్తిడికి గురయ్యి మృతి చెందాడ ని, అదేవిధంగా సింగరేణి యాజమాన్యం వారిని బ్లాక్ లిస్టులో పెట్టి అతని కుటుంబానికి కోటి రూపాయల ఎ క్స్ గ్రేషియా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా భవిష్యత్తులో సింగరేణిలో ఇలాంటి దాడు లు జరుగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డి మాండ్ చేశారు. భౌతికదాడులకు పాల్పడుతూ వేధింపులకు గురి చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిచో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు చేపట్టాలి

జిల్లా వ్యవసాయ, మండల ప్రత్యేక అధికారి దోమ ఆదిరెడ్డి



ప్రజాపక్షం /రామగిరి : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో సీజనల్ వ్యాధులు రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని మండల, గ్రామ స్థాయి అధికారులకు సూచించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి తెలిపారు. కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో శనివారం పారిశుధ్య నిర్వాహణపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ స్థాయి అధికారులు, సిబ్బందితో కలిసి పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు పారిశుధ్య నిర్వాహణ తీరు పట్ల అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే ఇంటి యజమానులు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామాల్లో మురికి కాలువల్లో పూడికతీత చేపట్టి బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, తాగునీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయాలని, పిచ్చి మొక్కలు తొలగించాలని గ్రామ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో గల వివిధ పాత్రల్లో వర్షపు నీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెంది వ్యాధుల బారిన పడే అవకాశాలు ఉన్నాయని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఇంటి యజమానులు చూసుకోవాలని సూచించారు. పారిశుధ్య నిర్వాహణ పై ప్రజలకు అవగాహన కల్పించాలని గ్రామ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. త్వరలో ప్రభుత్వం నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడివో శేషయ్య సూరి, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, కారోబార్ బర్ల భూమయ్య, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి




ప్రజాపక్షం/శంకరపట్నం : ప్రభుత్వ పాఠశాలల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు కాంపల్లి అరవింద్ డిమాండ్ చేశారు. మండలంలోని కేశవపట్నంలో శనివారం ఎస్‌ఎఫ్‌ఐ మండల స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతుల కోసం ప్రభుత్వం అరకొర నిధులను మంజూరు చేసిందని ఆరోపించారు. మధ్యాహ్న భోజన పథకానికి సరిపడా నిధులు విడుదల చేయకపోవడంతో నాసిరకమైన భోజనాన్ని విద్యార్థులకు అందిస్తున్నారని పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి వినయ్ సాగర్, కార్తీక్, తిరుమలేష్, కృతిరాజులు పాల్గొన్నారు.

# రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా మురికి గుంత



ప్రజాపక్షం/జమ్మికుంట : జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 23 వార్డులో మురికిగుంత ప్రమాదకరంగా మారింది. మూడు సంవత్సరాల క్రితం చెత్తా చెదారం పేరుకు పోయిన సందర్భంలో ఈ గుంతను తవ్వారు. సమస్య పరిష్కారమైన అనంతరం దాని మరమ్మత్తును వదిలేశారు. ఈ విషయమై ఎన్నోమార్లు మున్సిపల్ కమిషనర్, అధికారులకు విన్నవించినా స్పందించిన పాపాన పోలేదు. ఈ దారిపై రాకపోకలు సాగిస్తున్న వాహనదారులకు ఈ గుంత ప్రమాదకరంగా మారింది. రాత్రి సమయంలో సరిగా కనబడకపోడంతో ఇబ్బందికరంగా మారింది. పూర్తిగా చీకటిమయమైన దారిలో వస్తున్న వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. వెంటనే మరమ్మత్తులు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని అధికారులను కోరారు.

## వ్యవసాయ భూములకు వెళ్ళే దారిని పరిరక్షించాలి

బ్రాహ్మణపల్లి గ్రామస్థుల వినతి



ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : వ్యవసాయ భూములకు వెళ్లేందుకు పురాతన కాలం నుండి ఉన్న దారిని పరిరక్షించాలని పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామస్తులు కోరారు. ఈమేరకు శనివారం అదనపు కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం పెద్దపల్లి తహసీల్దార్ రాజ్ కుమార్ కు సమస్యను వివరించి ఫిర్యాదు చేశారు. సర్వే ప్రకారం దారి తనకే చెందుతుందని గ్రామానికి చెందిన పిడుగు లింగయ్య దున్ని నాటు వేశాడని అధికారులకు మొరపెట్టుకున్నారు. దారి దున్నడంతో ప్రస్తుతం వ్యవసాయ పనులకు పంట పొలాలకు వెళ్ళడానికి ఇబ్బందులు పడుతున్నామని అధికారులు విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో గ్రామస్తులు గాండ్ల మల్లేశం, బొల్లం తిరుపతి, దామెరకొండ మల్లయ్య, తోట కాంతయ్య, ఓదెల రాజు, మ్యాకల రాజయ్య, గురిజాల లక్ష్మ య్య, తిరుమలేశ్, గాండ్ల సదయ్య, నరేందర్, గురిజాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య అన్నారు.పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల,నిట్టూర్,నిమ్మలపల్లి గ్రామాలలో సానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అధికారులు ప్రజలకు తగిన సూచనలు చేసి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండేటట్లు చూడాలని, వర్షాకాలం దృష్ట్యా సానిటేషన్ పనులను సక్రమంగా నిర్వహించాలని, డ్రైనేజ్ లో చెత్త నిల్వలేకుండా చూడాలని, నీరు నిల్వఉన్నచోట ఆయిల్ బాల్స్ వేయాలని మురికి కాలువలు తీసిన వెంటనే బ్లీచింగ్ పౌడర్ చల్లించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్, ఎంపీ ఓ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద బాధిత కుటుంబాలకు సుందరం ఫౌండేషన్ చేయూత

ప్రజాపక్షం/రామగిరి : పెద్దపల్లి జిల్లా కమాన్పూర్‌మండల కేంద్రంలోని రాంనగర్ కు చెందిన మట్ట గోపాల్, పెంచికల్ పేటలోని పాత ఎస్సీ కాలనీకి చెందిన ఇరుగురాల లక్ష్మి లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఈ బాధిత కుటుంబాలకు సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి తమ ఫౌండేషన్ ద్వారా శనివారం మట్ట గోపాల్ కుటుంబానికి 50 కిలోలు, లక్ష్మీ కుటుంబానికి 25 కిలోల బియ్యం, అలాగే కమాన్ పూర్ లోని కేశవనగర్ కు చెందిన తోటపల్లి భూమయ్య గొంతు కాన్సర్ తో బాధ పడుతున్న బాధితుడికి నెలకు సరిపడా బియ్యంతో పాటు కిరాణా సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ సభ్యులు జంగపల్లి లక్ష్మణ్, గెల్లు లింగయ్య, చెన్నోజు చంద్రశేఖర్, కన్నూరి నగేష్, చిప్పకుర్తి అరవింద్ తో పాటు జంగపల్లి శ్రీను, జంగపల్లి రవి, జంగపల్లి తిరుపతి, కర్ణం సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



# దుబాయ్‌లో కొత్తపేట యువకుడు మృతి

**ప్రజాపక్షం / జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కొత్తపేట గ్రామానికి చెందిన తునికి శేఖర్(27) అనే యువకుడు దుబాయ్‌లోని షార్జాలో 20 రోజుల క్రితం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయం కుటుంబ సభ్యులు, గ్రామస్థులు జిడబ్ల్యుపిసి అధ్యక్షులు గుండెల్లి నరసింహ, బొడ్డుపెల్లి రాములకు తెలియజేయడంతో వెంటనే స్పందించి యువకుడు పని చేస్తున్న బీయ కంపేనితో మాట్లాడి ఇండియన్ కాన్సులేట్ ఆఫీస్(షార్జా)లో డెడ్‌బాడీ పంపించే ఏర్పాట్లు పూర్తి చేయించి శనివారం స్వగ్రామానికి తరలించారు. గల్ఫ్‌లో మరణించిన వారికి ఎన్నారై పాలసీ అమలు చేసి మృతిని కుటుంబానికి 5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు.

# కడెం పోలీసులు వాహనాల తనిఖీలు



**ప్రజాపక్షం/కడెం :** వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కడెం ఎస్.ఐ కృష్ణ సాగర్ రెడ్డి సూచించారు. శనివారం సాయంత్రం కడెం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

**బైంసా పట్టణంలో..**



బైంసా పట్టణంలో జిల్లా ఎస్పీ జి.జానకి షర్మిలా ఆదేశాలమేరకు బైంసా పట్టణ సీఐ పట్టణ సీఐ,ఎస్.ఐ షరీఫ్ ల ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేసి,వాహన పత్రాలు లేని,డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహన దారులపై ఎంవీ ఆక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రాజారెడ్డి తెలిపారు.

# పోలీస్ స్టేషన్‌లో మొక్కలు నాటిన ఎఎస్‌పి

**ప్రజాపక్షం/బైంసా:** బైంసా పట్టణంలోని ఓల్డ్ పోలీస్ స్టేషణ్ ఏరియా లో ఏఎస్పీ అవినాష్ కుమార్,ఎస్డీపీఓ,బైంసా సబ్ డివిజన్ అధ్వరియంలో బైంసా పట్టణ సీఐ రాజా రెడ్డి, ఎస్సై షరీఫ్ ,ఆర్ఐ వసంత్,ఆర్.ఎస్.ఐ గణేష్ సిబ్బంది సామూహికంగా మొక్కలను వనమహోత్త్సవంలో భాగముగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏఎస్పీ అవినాష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ విధిగా 4 మొక్కలు నాటి వాటి సంరక్షణను చూడాలని సూచించారు.



# ఎఆర్ పోలీసుల కృషి అభినందనీయం

## జిల్లా ఎస్‌పి డివి. శ్రీనివాసరావు



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ ప్రతినిధి :** జిల్లా రక్షణ విభాగంలో సివిల్, ఎఆర్ పోలీసులు రెండు కండ్ల లాంటి వారని జిల్లా ఎస్‌పి డివి. శ్రీనివాసరావు అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం ఆర్మ్మ్‌ర్ రిజర్వ్ ఫోర్స్ తో దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్‌పి డివి. శ్రీనివాస రావు ముఖ్యఅతిథిగా పాల్గొని సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. అనంతరం ఎస్‌పి మాట్లాడుతూ జిల్లా పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్, ట్రాఫిక్, క్రైం వంటి ప్రధాన విభాగాలతో పాటు ఎఆర్ విభాగం కూడా ఎంతో సమర్థవంతంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ఎన్నో సమస్యాత్మక పరిస్థితుల్లో ఘర్షణల నివారణలో, పండుగల బందోబస్తు, ఎన్నికల బందోబస్తు, గణేష్ నిమజ్జనం ఊరేగింపు వంటి విధుల నిర్వహణలో ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసుల కృషి ఎంతో ఉందని అభినందించారు. ప్రమోషన్లు, బదిలీలలో సిబ్బంది పనితీరుతో పాటు, ప్రత్యేక అవసరాలు కలిగిన వారిని కూడా దృష్టిలో ఉంచుకుని తగువిధంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎఆర్ విభాగపు సిబ్బంది సంక్షేమం కోసం మెడికల్ క్యాంపుల నిర్వహణ, ఉచిత రోగ నిర్ధారణ పరీక్షల వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది అని తెలిపారు. భవిష్యత్తులో కూడా వారి సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. పోలీస్ అంటే ఉద్యోగం కాదని అది ఒక సామాజిక బాధ్యత అని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ తమ విధులను క్రమశిక్షణాయుతంగా నిర్వర్తించి, బాధ్యతాయుతంగా మెదగాలని తెలియజేశారు. జిల్లాలో స్పెషల్ పార్టీ విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. జి ల్లాలో మావోయిస్టు కదలికలను నియంత్రించడంలో స్పెష ల్ పార్టీ కృషిని మరువ లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బి సిఐ రాణా ప్రతాప్, ఆర్ఐ అడ్మిన్ పెద్దన్న, ఆర్ఐఎంటిఒ అంజన్న, ఆర్ఐ హోంగార్డ్ ఇంచార్జ్ భరత్ భూషణ్, ఆర్ఎస్ఐలు, ఎఆర్ ఎస్ఐలు, జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షులు విజయ శంకర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# పిఆర్‌టియు తెలంగాణతోనే ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ పట్టణం లోని విశ్రాంతి ఉద్యోగుల సంఘ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి పి.ఆర్.టి.యు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు,టి.పి.సి.సి అధికార ప్రతినిధి,మేనిఫెస్టో అమలు కమిటీ సభ్యులను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతి సత్యనారాయణ ని ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా హర్షన్ రెడ్డి మాట్లాడుతూ బదిలీలు ప్రమోషన్ల తర్వాత ఏర్పడిన ఖాళీలను త్వరలో నే భర్తీ చేస్తారని,బదిలీలలో జరిగిన పొరపాట్లను త్వరలో పరిష్కరించడానికి, డి.ఎస్.సి 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ కల్పించడం కొరకు,సర్వీస్ రూల్స్ సాధనలో,ఎస్.ఏ లు,ఎం.ఈ.ఓ లుగా,డైట్ లెక్చరర్స్,జూనియర్ లెక్చరర్ గా పదోన్నతి కల్పించడం కొరకు పాటుపడతానని, 5500 పోస్టులు మంజూరి కి కృషి చేస్తానని,పెండింగ్ లో ఉన్న డిఏ ల మంజూరు కు జీఓ 317 బాధితులకు న్యాయం చేయడానికి,మోడల్ స్కూల్ ల బదిలీల సమస్యల సాధనలో ముందుంటానని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు.రాష్ట్రం నలుమూలల నుంచి రెగ్యులర్ మండల విద్యాధికారులు,ఎఫ్.ఎసి మండల విద్యాధికారులు,గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అందరు కూడా వచ్చి.జి.హర్షవర్ధన్ రెడ్డి ని కలవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధన కార్యదర్శి పర్వతి సత్యనారాయణ,జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాటకారి సాయన్న,చక్రాల పరిప్రసాద్,వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల రవిరాజ్,నాయకులు సురేష్,శ్రీకాంత్,హరిహర నాథ్,తుమ్మల దేవ రావు,పి.రజిత,నందిత,ఉద్యోగులు తదితరు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసం ముందు అంగవైకల్యం బలాదూర్

## వెల్డింగ్‌షాపుతో కుటుంబాన్ని పోషించుకుంటున్న గట్టు మధు

## పెన్షన్ ఇప్పించాలంటూ మంత్రికి వేడుకోలు



**ప్రజాపక్షం/చిగురుమామిడి :** అవయవాలు సరిగా ఉన్నా జీవించడం భారమవుతున్న నేటి సమాజంలో అంగవైకల్యం ఉన్నా ఆత్మవిశ్వాసంతో జీవిస్తూ పదిమందికి ఆదర్శంగా నిలుస్తున్నాడు ఓ నిరుపేద యువకుడు. వివరాల్లోకి వెళ్తే కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో ఒగులాపూర్ గ్రామానికి చెందిన గట్టు మధు దాదాపు మూడు సంవత్సరాల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో తన కాలును పోగొట్టుకున్నాడు. అంతటితో కృంగిపోకుండా ఆత్మవిశ్వాసం, గుండె ధైర్యంతో ముందుకు వెళ్తున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన గట్టు మధుకు ముగ్గురు పిల్లలు, ఎలాంటి ఆస్తిపాస్తులు లేని మధు ఆరోగ్యం నుంచి కోలుకున్నాక కృత్రిమ కాలుతో వెల్డింగ్ షాపు నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో రెండున్నర సంవత్సరాలుగా ఎలాంటి పించన్ మంజూరు కాకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నానని ఆవేదన వ్యక్తం చేశాడు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెన్షన్ అందుతుందోమేనని ఆశగా ఎదురుచూస్తున్నాడు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తనకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయించి ఆదుకోవాలని కోరుతున్నాడు. వికలాంగుడినైన తనకు ప్రభుత్వం ఆదుకుని ఎవరైనా దాతలు తోడ్పాటునందించి ఆర్థిక సహాయం అందజేసి మరింత ఉపాధి కలిగేలా చూడాలని కోరుతున్నాడు

# కేశవపట్నం బస్టాండును పరిశీలించిన ఇన్‌చార్జి డిఎం



**ప్రజాపక్షం/శంకరపట్నం :** మండల కేంద్రంలోని కేశవపట్నం బస్టాండును హుజురాబాద్ ఇంచార్జి డిఎం వెంకటేశ్వర్లు శనివారం పరిశీలించారు. కేశవపట్నం వ్యవసాయ మార్కెట్ మధ్య ఖాళీ స్థలంలో కేశవపట్నం గ్రామ పంచాయతీ సిబ్బంది మట్టిని పోశారు. ఈ దారి గుండా ఆర్టీసీ బస్సులు ప్రయాణించినప్పుడు ప్రమాదాలు జరగకుండా అధికారులు మట్టి దారి ఏర్పాటు చేస్తుండగా ఆర్టీసీ స్థలంలో మట్టి పోస్తున్నారన్న సమాచారం మేరకు హుజురాబాద్ ఇంచార్జి డిఎం కేశవపట్నం బస్టాండును పరిశీలించారు. ఎంపిడివోతో ఫోన్‌లో మాట్లాడారు. కాగా ఈ స్థలం మాదేనంటూ ఆర్టీసీ అధికారులు చెబుతుండగా ప్రభుత్వ స్థలమని మండల అధికారులు పేర్కొనడం విశేషం. ఈ విషయమై ఆర్టీసీ పై అధికారులకు నివేదిక పంపించినట్లు వారు తెలిపారు.

# ఈత వనాలతో గీత కార్మికులకు ఉపాధి




**ప్రజాపక్షం / ఎండపల్లి :** ఈత వనాలతో గీత కార్మికులకు ఉపాధి లభిస్తుందని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 75వ వన మహోత్సవంలో ఈత చెట్లు విరివిగా నాటి గీత కార్మికులకు అండగా నిలవాలని ధర్మపురి సర్కిల్ ఎక్సైజ్ సిఐ మహేంద్ర సింగ్ తెలిపారు. శనివారం జగిత్యాల జిల్లా ప్రొబెషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు ధర్మపురి ఎక్సైజ్ స్టేషన్ 75వ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా స్థానిక గౌడ సంఘం నేతలు కార్మికులతో కలిసి గుల్లకోట గ్రామంలో ఈత చెట్ల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ మహేంద్ర సింగ్, సిబ్బంది గంగాధర్, జలపతి, దుర్గా ప్రసాద్, రజిత, గుల్లకోట గౌడ సంఘం అధ్యక్షులు గొల్లపల్లి సత్యం గౌడ్, ఉపాధ్యాక్షులు బిసగోని అంజయ్య, అలాగే సభ్యులు, గొల్లపల్లి శంకరయ్య, బుర్ర శ్రీను, పాకాల అశోక్, గొల్లపెల్లి అంజి గౌడ్, గొల్లపల్లి నరేష్, బీసకొని గంగన్న పాల్గొన్నారు.

# జువ్వాడి బ్రదర్స్‌ను విమర్శిస్తే సహించేది లేదు

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి.



**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** స్థానిక ఎమ్మెల్యే సంజయ్ శుక్రవారం మెట్‌పల్లిలో తన కార్యాలయలో విలేఖరు సమావేశం ఏర్పాటు చేసి, జువ్వాడి బ్రదర్స్‌పై చేసిన విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జువ్వాడి కృష్ణారావు ఎండోమెంట్ అధికారులను బెదిరించిప్రొసిడింగ్ కాపీలను తీసుకున్నాడని ఎమ్మెల్యే సంజయ్ ఆరోపించడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. జువ్వాడి బ్రదర్స్‌ను విమర్శిస్తే సహించేది లేదన్నారు. ఈకార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు దుదిగాం గంగాధర్, బిసి సెల్ అధ్యక్షుడు బుస రాజేశ్వర్, మాజీ ఎంపిటిసిలు వెంకట్, జలేష్, నాయకులు బండి రాజేష్, ఎల్లాల వెంకటరెడ్డి, కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి, క్యాతం తిరుపతి రెడ్డి, గడ్డం శేఖర్ రెడ్డి, రెబ్బటి రాజశేఖర్ యాదవ్, తీపిరి అశోక్, కొమ్ముల మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఆత్మహత్యకు ప్రయత్నించిన మహిళను కాపాడిన పోలీసులు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** జిల్లా కేంద్రంలోని శనివారం రోజు ఉదయం 10.30 నిమిషాలకు పట్టణ పోలీసులకు ఫోన్ ద్వారా సుమారు 27 సంవత్సరాల వయస్సు గల ఒక వివాహిత మహిళ బంగల్ పేట్ చెరువు దగ్గర ఆత్మహత్య చేసుకోవటానికి ప్రయత్నిస్తుందని సమాచారం ఇవ్వటం జరిగింది వెంటనే అప్రమత్తమైన పట్టణ పోలీ స్ స్టేషన్ పోలీసులు వెంటనే బ్లూ కోల్ట్ సిబ్బందిని అక్కడికి పంపి ఆమెని కాపాడి పోలీస్ స్టేషన్ తీసుకుని వచ్చారని డిఎస్పి రంగారెడ్డి అన్నారు. వివరాల్లోకి వెళితే ఒక మహారాష్ట్ర బీదర్‌కి చెందిన వివాహిత మహిళా ఒక సంవత్సరం క్రితం ఆ మహిళ యొక్క భర్త చనిపోయాడు,ఆమెకి ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఖానాపూర్లో నివసించే వెంకటేష్ అనే అతనితో ఇంస్టాగ్రామ్‌లో పరిచయమై పెళ్లి చేసుకున్నారు. ఇప్పుడు మహాలక్ష్మి వాడలో గల డబుల్ బెడ్‌రూమ్‌లో ఉంటున్నారు. కుటుంబ కలహాల వల్ల ఆమె ఈ రోజు ఆత్మహత్య చేసుకోవడానికి బంగలపేట్ చెరువుకి వెళ్ళటం జరిగింది.నిర్మల్ పట్టణ పోలీసు వారు వాళ్ళ కుటుంబ సభ్యులని పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి ఆ మహిళని వారికి అప్పగించడం జరిగింది.ఈ సందర్భంగా నిర్మల్ డి.ఎస్.పి గంగారెడ్డి,నిర్మల్ పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ని,బ్లూ కోర్ట్ సిబ్బంది ని అభినందించారు.

# ఇంకా రాని గ్యాస్ సబ్సిడీ డబ్బులు

### అయోమయంలో లబ్ధిదారులు
### పట్టించుకోని గ్యాస్ ఏజెన్సీలు, అధికారులు

**ప్రజాపక్షం / నందిపేట్:** అర్హులైన గ్యాస్ వినియోగదారులకు, శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తాము సబ్సిడీ ఇస్తున్నామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతుంది. కాని డబ్బులు రావడం లేదని వినియోగదారులు మొత్తుకుంటున్నారు. ఏజెన్సీలు తమకు ఏమి తెలియదని అంత మండల అధికారులకే తెలియాలని చేతులు ఎత్తివేస్తుంది. మరి ప్రభుత్వం ఇస్తున్నామని చెబుతున్నా సబ్సిడీ డబ్బులు ఎటు పోతున్నాయని అందరిని వేదిస్తున్న ప్రశ్న.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలను నెరవేరుస్తామని ప్రజలకు హామీ ఇచ్చింది. ఇందులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, జీరో కరెంటు బిల్లు అమల్లోకి వచ్చాయి. ఇంకా రుణమాఫీ, రైతు భరోసా, గ్యాస్ సబ్సిడీ, మహాలక్ష్మి పథకాలు అమల్లోకి రాలేకపోయాయి. ప్రభుత్వం తెల్లరేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకొని ఈ పథకాలు అమలు చేస్తుంది. ఇందులో భాగంగా గ్యాస్ సబ్సిడీ పథకం అమల్లోకి వచ్చిందని అనుకుంటున్న అలా జరగడం లేదు. చాలా మంది వినియోగదారులు అసలు సబ్సిడీ గురించి అటు మండల ఆఫీస్ చుట్టు, ఇంకోవైపు గ్యాస్ ఏజెన్సీ చుట్టు తిరిగి తిరిగి వేసారిపోతున్నారు. ప్రభుత్వం సబ్సిడీ విడుదల చేస్తే ఎటుపోతున్నాయి. దీని గురించి ఎవరు పట్టించుకోకపోవడం విచారకరం. లబ్ధిదారులు బ్యాంకు ఖాతాలో డబ్బులు పడకుంటే గ్యాస్ ఏజెన్సీ ఖాతాలో పడుతున్నాయా తెలియాలి.

ఈ వైపు అదికారులు ఆలోచించాలి. లేదా ప్రభుత్వం ఈ విషయం స్పష్టం చేయాలి. లేదా సబ్సిడీ మంజూరు చేస్తే ఆ డబ్బులు గ్యాస్ వినియోగదారులకు అందకుండా ఎటుపోతున్నాయో చెప్పాలని అందరు అంటున్నారు. నిజానికి కేంద్ర ప్రభుత్వం ఒక్కొక్క గ్యాస్ బండకు కేవలం రూ. 47 సబ్సిడీ లబ్ధిదారుల బ్యాంకు ఖా తాలో జమ చేస్తుంది. ఇదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎందు కు బ్యాంకు ఖాతాలో జమ చేయడం లేదు. పేరుకే గ్యాస్ బండకు సబ్సిడీ ఇస్తామని ప్రభుత్వం చెబుతుందని లబ్దిదారులు అంటున్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ స్పందించి ఎక్కడ లోపం ఉందో సరిదిద్దాలని అంటున్నారు.

## రైలులో నుంచి జారి పడి ఇద్దరు వ్యక్తుల మృతి




**ప్రజాపక్షం/ నిజామాబాద్ అర్బన్ :** రైలులో నుంచి జారి పడి ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మృతి చెందినట్లు రైల్వే ఎస్సై సాయిరెడ్డి తెలిపారు. నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి రైల్వేస్టేషన్‌కు దగ్గరలో శుక్రవారం అర్ధరాత్రి ఇద్దరు గుర్తు తెలియని వ్యకులు రైలులో నుంచి పడి మృతి చెందారని పట్టాల పక్కన ఇద్దరు వ్యక్తుల మృతదేహాలున్నాయని రైల్వే స్టేషన్ మాస్టస్ సమాచారమందించారని అక్కడ పరిస్థితిని బట్టి చూడగా వాళ్లిద్దరూ గుర్తు తెలియని రైలు నుంచి పడిపోయినట్లుగా కనిపిస్తుందని, మృతుల వివరాలు ఇంకా తెలియలేదని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## హోంగార్డు సంపత్ ఆత్మహత్య

**ప్రజాపక్షం, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా కమీషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు సంపత్(43) ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే ఎస్సై సాయిరెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శనివారం వేకువజామున విధులకు వెళుతున్నానని కుటుంబ సభ్యులకు చెప్పి బయటకు వచ్చిన సంపత్ సుమారు 4 గంటల సమయంలో ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి బలవన్మరణం చెందాడని తెలిపారు. ఎల్లమ్మగుట్టకు చెందిన సంపత్‌కు భార్య, ఇద్దరు పిల్లలున్నారని, సూసైడ్‌కు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందన్నారు.

## గుడుంబా స్థావరాలపై అధికారుల దాడి



**ప్రజాపక్షం / జగిత్యాల ప్రతినిధి :** రాయికల్ మండలం దర్మాజీపేట, రాజ్ నగర్ తండా, గాంధీ తండాల్లో నిర్వహిస్తున్న గుడుంబా స్థావరాలపై పోలీస్, ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా శనివారం దాడులు నిర్వహించారు. సమారు 250 లీటర్ల బెల్లం పానకం, నాటు సారా తయారీ సామాగ్రిని ద్వంసం చేశామని, రాయికల్ ఎస్సై తీగల అశోక్, ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు అప్పగింత

**ప్రజాపక్షం / ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణానికి చెందిన మెరుగు శ్రీనివాస్, గొల్లపల్లి మండలం బొంకూర్ గ్రామస్తుడు ఐతం వెంకటేష్‌లు గత నెల రోజుల క్రితం వారి మొబైల్ ఫోన్లు పోగోట్టుకున్నారు. ఈ మేరకు ధర్మపురి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సిఈఐఆర్ పోర్టల్ ద్వారా సంబంధిత ఫోన్‌ల ఆచూకీ కనుగొన్న ధర్మపురి ఎస్ఐ పులిచెర్ల ఉదయ్ కుమార్ శనివారం బాధితులకు మొబైల్ ఫోన్లు అందజేశారు



## సామాజిక అంశాలపై పోలీస్ కళాబృందం అవగాహన



**ప్రజాపక్షం / గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని చిల్వకోడూర్ గ్రామంలో పోలీస్ వారు నూతన చట్టాలు,రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ల మోసాలు, సైబర్ మోసాలు, గంజాయి నివారణపై అవగాహన, మూఢ నమ్మకాలు, ఆత్మహత్యల నివారణ, సిసి కెమెరాలు యొక్క ఆవశ్యకత గురించి జిల్లా పోలీస్ కళాబృందం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లయితే 1930 నెంబర్‌కు పిర్యాదు చేయాలని, పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగినా వెంటనే తెలుస్తుందని తెలిపారు. సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని గ్రామస్థులను కోరారు. నేరరహిత గ్రామాలుగా చేయడానికి ప్రజలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సతీష్, పోలీస్ సిబ్బంది, కళా బృందం సభ్యులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు.

## ఉద్యమ గాన కోకిల అవార్డు అందుకున్న పలిగిరి రాజేందర్



**ప్రజాపక్షం/ధర్మపురి :** తెలంగాణ ఉద్యమంలో భాగంగా తెలంగాణ ధూంధాం ద్వారా ఉమ్మడి పది జిల్లాల వ్యాప్తంగా వందల ప్రదర్శనలు ఇచ్చి తన ఆట పాటలతోప్రజలలోచైతన్యం రేకెత్తించిన ఉద్యమ గాయకుడు పలిగిరి రాజేందర్ ఉత్తమ తెలంగాణ పీపుల్స్ మూమెంట్ సంస్థ ద్వారా ఉద్యమ గాన కోకిల అవార్డు అందుకున్నారు. ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన పలిగిరి రాజేందర్ తెలంగాణ మలిదశ ఉద్యయంలో భాగంగా తెలంగాణ పది జిల్లాల వ్యాప్తంగా వందల వేదికలపై తన ఆట పాటలతో ప్రజలను చైతన్యపరిచి తెలంగాణ ఆవశ్యకతను తెలియజేశాడు. అందుకుగాను ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ సంస్థ పలిగిరి రాజేందర్‌కు ఈ అవార్డును అం దజేశారు. శనివారం రోజున కరీంనగర్ ప్రెస్‌క్లబ్‌లో ప్రముఖుల చేతుల మీదుగా ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు కవులు, కళాకారులు పలిగిరి రాజేందర్‌ను అభినందించారు.

## బావిలో పడిన నక్క...

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని పాత దామరాజ్‌పల్లి గ్రామంలోని వ్యవసాయ బావిలో ఒక నక్క పడింది. బావిలో పడిన నక్కను శనివారం స్థానికుల సహాకారంతో అటవీ శాఖ అధికారులు రక్షించారు. గ్రామ శివారులోని బావిలో నక్క పడిన విషయాన్ని అటుగా వెళ్లిన స్థానిక రైతులు గ్రహించి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకుని స్థానికుల సహాకారంతో నక్కను బయటకు తీసి అడవిలోకి వదిలేశారు.



## మొక్కలు నాటిన నాయకులు

**ప్రజాపక్షం / వెల్గటూర్ :** ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బసంత్ నగర్ వాస్తవ్యులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ మార్గదర్శకంలో ఆలయ ఫౌండేషన్ సభ్యులు మిట్టపల్లి రాజేందర్ జన్మదినం సందర్భంగా వెల్గటూర్ బిజెపి మండల అధ్యక్షులు గోపతి జనార్థన్ ఆధ్వర్యంలో కోటిలింగాల రోడ్డులో శనివారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, ధనశెట్టి సత్తన్న, ముడిముడుగుల భూమేష్, గట్ల రాజేందర్, సుద్దాల రమేష్, పత్తిపాక సురేష్, సప్ప తిరుపతి, గరుడ చక్రపాణి, నలమిల మల్లేష్, భూమయ్య, తదితరులు ఉన్నారు.

## అన్నదానానికి విరాళం

**ప్రజాపక్షం / ధర్మపురి:** ప్రముఖ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహ స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదానం కార్యక్రమానికి శనివారం నిజామాబాద్ జిల్లాకు చెందిన సిరిపల్లి ధర్మ, వాసవి దంపతులు రూ.లు 1లక్షా 116 విరాళంగా అందించారు. ఈ మేరకు ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్‌కు దాతలు చెక్కు అందజేశారు. దాతలకు స్వామి వారి ఫోటో శేషవస్త్రం, ప్రసాదాన్ని ఈవో అందజేశారు.



## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం



**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు పాఠశాల ఆవరణలో శనివరం యువజన సంఘాల సభ్యులు, నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు జెఎన్. అశోక్, ఎం. స్వప్న, సిహెచ్ బాపురావు, కే. ఉదయశ్రీ, వి. భవానీ అనే ఉపాద్యాయ సిబ్బందిని పాఠశాల ఉపాధ్యాయులతో పాటు పూర్వ విద్యార్థులు, యువజన సంఘాల సభ్యులు, నాయకులు ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కోదండపాణి, ఉపాధ్యాయుడు కోల రమేష్, నాయకులు సున్నం సత్యం, గుమ్మల రమేష్, నాంపల్లి వెంకటాద్రి, బుర్రి ముత్యం, రాధారపు దేవదాస్, తరి రామానుజం, పాఠశాల కమిటీ చైర్మన్ రాధారపు పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ అందుకున్న జగిత్యాల జిల్లా వాసి నక్క రాజు

### అభినందించిన ట్రస్మా జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ రావు.



**ప్రజాపక్షం / జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన ఆద్యాత్మిక వేత్త, విద్యావేత్త నక్క రాజు డాక్టరేట్ అందుకున్నాడు. తెలంగాణ సరస్వతీ పరిషత్ ఆడిటోరియం హైదరాబాద్‌లో ఆసియా ఇంటర్నేషనల్ రీసర్చ్ యూనివర్సిటి నుండి విద్య, ఆద్యాత్మిక రంగాలలో చేసిన సేవలను గుర్తించి నక్క రాజుకు డాక్టరేట్ అందించారు. డాక్టరేట్ అవార్డు గ్రహిత శ్రీ గ్లోబల్ హై స్కూల్ బుగ్గారం కరస్పాండెంట్ నక్క రాజును ట్రస్మా జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోయినిపల్లి శ్రీధర్ రావు అభినందించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రావు మాట్లాడుతూ నక్క రాజు డాక్టరేట్ అందుకోవడం బుగ్గారం మండలానికే కాకుండా జగిత్యాల జిల్లాకే గర్వకారణమని అన్నారు. జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎన్నం కిషన్ రెడ్డి, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గడ్డం రమేష్, విద్యావంతులు, మేధావులు, మిత్రులు అభినందించారు.

## కెజి వీల్స్ రోడ్డు ఎక్కితే చర్యలు ఉన్నాయా... లేవా...?

**ప్రజాపక్షం / జగిత్యాల రూరల్ :** పొలాలు దుక్కి దున్నే సమయం కాబట్టి పొలాలు దున్నే ట్రాక్టర్ యజమానులు కేజ్ వీల్‌స ట్రాక్టర్లతో రోడ్డు నాశనం చేస్తున్నా, సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరేత్తకుండా ఉండడం, కేజ్ వీల్స్ ట్రాక్టర్లు దర్జాగా జగిత్యాల రూరల్ మండలంలోని గ్రామాలలో డాంబర్ రోడ్డుపై నుండి నడుపుతున్నారు. దీంతో రోడ్డు తీవ్రంగా నాశనం అవుతుందని రోడ్డు మార్గం ద్వారా వెళ్లే వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేజ్ వీల్స్ ట్రాక్టర్ల ద్వారా ఎదురుగా వచ్చే ద్విచక్ర వాహనాలు స్కిడ్ అయి పడిపోయిన సంఘటనలు ఉన్నాయి. కేజ్ వీల్స్ నడిపే ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు రోడ్డుపై ఎక్కించకుండా వేరే మార్గం గుండా వెళ్లాలని, ఒకవేళ కేజ్ వీల్స్ ట్రాక్టర్లు రోడ్డు గుండా వెళ్తే చర్యలు ఉన్నాయా లేవా..? అనే సందేహాలు జగిత్యాల రూరల్ అధికారుల తీరుపై పలు సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. ఇకనైనా కేజ్ వీల్స్ రోడ్డు ఎక్కకుండా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని పలువురువ వాహనదారులు కోరుతున్నారు.



## వృథాగా పోతున్న నీరు



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** ఏరియాలోని ప్రజలకు ఉపయోగపడే నీరు పైపు లీక్ అయ్యి రెండు రోజుల నుండి వృధాగా పోతుండడంతో నీటి కొరతతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. మెయిన్ పైప్ లీక్ అయిన కారణంగా ఆర్కే8 కాలనీ, కృష్ణమూర్తి నగర్, సుందరయ్య నగర్ ప్రాంతాలలో నీరు రావడం లేదు. నీటి కొరత వలన కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చెడిపోయిన పైపులైనుకు మరమ్మతులు చేసి, నీటి సమస్యలను తీర్చాలని స్థానికులు కోరుతున్నారు.

## ఏడు క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



**ప్రజాపక్షం/బెల్లంపల్లి :** కన్నెపల్లి మండలం జజ్జరవెల్లి గ్రామంలో రాజేష్ కిరాణం వద్ద అక్రమంగా నిలువ ఉంచిన ఏడు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. పట్టుకున్న బియ్యంతో పాటు నిందితున్ని శనివారం తహసిల్దార్ శ్రావణ్ కుమార్ ఎదుట హాజరపరిచినట్లు ఎస్ఐ గంగారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రేషన్ బియ్యం దందా చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టుబడిన రేషన్ బియ్యాన్ని సీజ్ చేసి నిందితులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.

## పురుగుల మందు తాగిన వ్యక్తి మృతి...

**ప్రజాపక్షం/సోన్ :** మండలంలోని పాకపట్ల గ్రామంలో నివాసం ఉంటున్న బోథ్ గ్రామానికి చెందిన పూజారి గంగయ్య(27) పురుగుల మందు తాగి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు గత ఎనిమిది సంవత్సరాల నుంచి పాక్‌పట్ల గ్రామంనందు జీతం ఉంటూ తన భార్య కొడుకుతో జీవనం సాగిస్తున్నాడు. గత కొన్ని రోజుల నుంచి తన భార్యకు ఆరోగ్యం బాగోలేనందు వలన తన తల్లి గారి ఇంటి వద్ద ఉంటుందని,తను వెళ్లి పిలిచిన రావడంలేదని మనస్థాపన చెంది శుక్రవారం పురుగుల మందు తాగి నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ శనివారం మరణించినాడని, మృతుని భార్య రేణుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ భూమేశ్వర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# కాంట్రాక్టు కార్మికులపై వేధింపులు మానుకోవాలి




**ప్రజాపక్షం / నస్పూర్ :** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల కు టుంబాలకు ఉచిత వైద్యం కల్పించలేని సింగరేణి యాజమాన్యం మెడికల్ క్యాంపులలో బిపి, షుగర్, ఇసిజి టెస్టుల పేరుతో కార్మికులను ఆందోళనకు గురి చేయవద్దని (ఎస్‌సిడబ్ల్యు ఐఎఫ్టియు) సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డి బ్రహ్మానందం ఆరోపించారు. శనివారం నస్పూర్ లోని సివిల్ కార్యాలయంలో నిర్వహించిన ద్వారా సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సింగరేణి వివిధ విభాగాల్లో పనులు చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ప్రధానంగా దుమ్ము కారణంగా జబ్బు చేసి, ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని అన్నారు. కానీ ఈ కార్మికులకు సింగరేణిలో ఎక్కడ కూడా ఉచిత వైద్యం, ఇన్ పేషెంట్‌గా సౌకర్యాలు కల్పించడం లేదని విమర్శించారు. నేడు సంస్థ ఆరోగ్యవంతమైన కార్మికులు కావాలని ఉద్దేశంతో డిస్పెన్సరీ, మైనింగ్ ఏరియాలో ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. బి.పి, షుగర్, ఇసిజిలో, చిన్న చిన్న తేడాలొచ్చిన సింగరేణి, కాంట్రాక్టు కార్మికులను డ్యూటీలోకి తీసుకోకుండా డాక్టర్లు నాట్ ఫర్ ఆఫ్ డ్యూటీ అని రాస్తున్నారని దీంతో ఫిట్ ఫర్ డ్యూటీ సర్టిఫికేట్ కోసం కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. యాజమాన్యం చిత్తశుద్ధితో కార్మికుల ఆరోగ్యంతో పాటు వారి కుటుంబాలకు ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, శంకర్, తిరుపతి, గోపాల్, అప్పారావు, రాజు, జంపయ్య, సంపత్, నాగరాజు, కొమురయ్య, నరసమ్మ, కమలమ్మ, పుష్ప, శారద, నాగమణి, తిరుమల, గౌరి, లక్ష్మి , రాజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నేడు కోవెల కళానిధి శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** శాస్త్రీయ నృత్యం ద్వారా మన భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలతో పాటు ఆధ్యాత్మికతను అందరికి అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఆదివారం కోవెల కళానిధి ద్వారా మంచిర్యాల పట్టణంలో శాస్త్రీయ కూచిపూడి నృత్య ప్రదర్శన ఉత్సవాలను నిర్వహించనున్నట్లు కోవెల కళానిధి నిర్వాహకులు రమ్య, మంచిర్యాల స్నేహ పౌండేషన్ నిర్వాహకులు కెవి చిదానందకుమారి వెల్లడించారు. శనివారం సాయంత్రం స్థానిక శుభం కన్వర్షన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ, శాస్త్రీయ నృత్య ప్రదర్శన వల్ల చిన్నతనం నుండి పిల్లల్లో మన భారతీయ సంస్కృతి తో పాటు అధ్యాత్మికను అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. అమెరికా నుండి గత కరోనా సమయంలో అంతర్జాలం ద్వారా ఎంతో మందికి శాస్త్రీయ నృత్యం విలువను తెలుపుతు ఇంట్లోనే నృత్యం నేర్చుకునే విధంగా అవగాహణ కల్పించడం జరిగిందన్నారు. అమెరికా నుండి ఇప్పుడు మొదటి సారి భారతదేశంలో మంచిర్యాలలో కోవెల కళానిధి ద్వారా ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అమెరికా నుండి వచ్చిన కళాకారులతో పాటు స్నేహ పౌండేషన్ ద్వారా ఆరవై మంది విద్యార్థులు తమ నృత్య ప్రదర్శనలను స్థానిక శుభం కన్వర్షన్ హాలులో జరిగే శాస్త్రీయ నృత్య వేడుకలో ప్రదర్శిస్తారని తెలిపారు. కావున ఈ శాస్త్రీయ నృత్య పండుగను ఎక్కువ సంఖ్యలో కళాకారులు , కళాపోషకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# విద్యార్థి సామాజిక కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషించింది జగన్మోహన్

### న్యాయవాద పరిషత్ అధ్యక్షునిగా జగన్మోహన్‌గౌడ్ నియామకం



**ప్రజాపక్షం/ నిజామాబాద్ అర్బన్ :** విద్యార్థి సామాజిక కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషించింది జగన్మోహన్ గౌడ్ అని తెలంగాణ రాష్ట్ర న్యాయవాద పరిషత్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా న్యాయవాద పరిషత్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పరిషత్ జిల్లా స్థాయి సమావేశంలో రాష్ట్ర న్యాయవాద పరిషత్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి మంగులాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయవాద పరిషత్ అధ్యక్షునిగా సీనియర్ న్యాయవాది, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్‌గౌడ్ నియమించారు. రాష్ట్ర న్యాయవాద పరిషత్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ సభ్యుల అభిప్రాయాలను సేకరించిన అనంతరం జగన్‌ను పరిషత్ అధ్యక్షులుగా నియమించామన్నారు. సంఘ్ పరివార్‌తో సుదీర్ఘంగా ఉన్న సంబంధాలను నేపథ్యంగా తీసుకుని న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్ష బాధ్యతలను అప్పగించామన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకవచ్చిన నూతన చట్టాలను జన బాహుళ్యంలో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరముందని ఆ దిశగా జిల్లా న్యాయవాద పరిషత్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షునికి జగన్మోహన్‌గౌడ్‌కు రాష్ట్ర అధ్యక్షులు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో న్యాయవాదులు బండారి కృష్ణనంద్, పడిగెల వెంకటేశ్వర్, సి.సాయి రెడ్డి, మానిక్‌రాజ్, బిట్ల రవి, నారాయణ దాసు, విఘ్నేష్, శాస్త్రి, కేశవరావు, వసంత్‌రావు, కృష్ణ, పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలి

### మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** జిల్లా కేంద్రంలోని ప్రియదర్శిని నగర్ విజేత స్కూల్ లో శనివారం నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో మున్సిపల్ చైర్మన్,పట్టణ సి.ఐ ప్రవీణ్ కుమార్,అటవీశాఖ అధికారి సంతోష్,విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.అనంతరం మొక్కలు,సంరక్షణ,వాటి విలువలు తెలిపేట్టు, విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలను తిలకించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మొ క్కలు బాధ్యతగా తీసుకుని నాటాలి.నాటిన మొక్కల సంరక్షణ చేయాలని,అన్నారు. ప్రినిపాల్ సుమలత, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు,తదితరులు ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం దిశగా పనిచేయాలి

### బిజెపి జిల్లా అధ్యక్షుడు అంజి కుమార్ రెడ్డి

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశానికి నిర్మల్ జిల్లా ప్రతినిధులు వెళ్లి రావడం జరిగిందని జిల్లా అధ్యక్షుడు అంజికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో భారత జనతా పార్టీని ఆదరించి 8 పార్లమెంట్ స్థానాలను ఇచ్చినటువంటి తెలంగాణ ప్రజలకు తెలంగాణ అని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చెప్పిన సందేశాన్ని సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు ద్వారా ప్రజలకు వివరించడం జరిగిందని అన్నారు. రాబోయే స్థానిక గ్రామపంచాయతీ మండల,మున్సిపల్, జిల్లా పరిషత్, సహకార ఎలక్షన్లలో భారతీయ జనతా పార్టీ విజయమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించడం కోసం జిల్లా,మండల స్థాయిలో విస్తృత సాయి కార్య స్థాయి కార్యకర్తల సమావేశాలు నిర్వహించాలని జిల్లా కార్యవర్గానికి సూచించడం జరిగింది.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరిచి ఇతర పార్టీ నాయకులను తమ పార్టీలో అక్రమంగా చేసుకుంటూ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ ప్రజా పాలనను పక్కనపెట్టి ప్రజల సమస్యలను విస్మరించి తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రూపొందించుకొని స్థానిక పోరాటం చేసి ప్రజల పక్షాన ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాటాలను చేయాలని తెలపడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో అల్మెడి కన్వీనర్ అయ్యగారి భూమయ్య, రాష్ట్ర శీన నాయకులు రావుల రామనథ్,జిల్లా ప్రధాన కార్యదర్శిలు రాజేశ్వర్ రెడ్డి, మెడి మెడిసిమ్మె మెడిసిమ్మెరాజు, అసెంబ్లీ కన్వీనర్ గాదె విలాస్ పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో చిక్కుకుపోతున్న యువత



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** యువత మద్యానికి,డ్రగ్స్ కు అలవాటై అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని. జల్సాలకు అలవాటై ఈజీ మని కోసం పక్కదారులు పడుతున్నారని పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు సింగర్ వెంకటేష్ అన్నారు.జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో సమావేశంలో మాట్లాడుతూ సోషల్ మీడియాలో చెడు రీల్స్ ను చూస్తూ అట్రక్షన్ ఐ వాటిని అనుసరిస్తూ సోషల్ మీడియా లోనే విలీనం అవుతున్నారు.ప్రభుత్వాలు కొన్ని యాప్లను బ్యాన్ చేయాలని కోరుతున్నాం,నిన్న నిర్మల్ లో జరిగిన సంఘటనపై మతిన్ మాఫియా పేరిట ఆగడాలు సృష్టిస్తున్న వారిపై పూర్తి విచారణ జరిపించి,చర్యలు చేపట్టాలని ఈ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని యువత సోషల్ మీడియాలో వస్తున్న చెడు వాటిపైన ఎక్కువ దృష్టి సారిస్తున్నారని దీని కోసం ప్రత్యేకంగా కళాశాలలో,సోషల్ మీడియా పై క్లాసులు బోధించాలని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు,రాజ్ మారుతి,రాజేష్,నవీన్ పాల్గొన్నారు.

## ఎంపిపి సేవలు అభినందనీయం..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** సోన్ మండలం తాజా మాజీ మండల అధ్యక్షురాలు మానస హరీష్ రెడ్డి,ఐదేళ్లపాటు అభివృద్ధి,సంక్షేమ రంగాల్లో విశేషంగా కృషి చేశారని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ వి.శోభారాణి నిర్మల్ మండల మాజీ ఎంపీపీ వి.సత్యనారాయణ గౌడ్ కొనియాడారు.శనివారం చైర్పర్సన్ నివాసం నిర్మల్ లోని ఇందిరానగర్ లో మానస హరీష్ రెడ్డిల దంపతులను శాలువలతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా శోభారాణి,సత్యనారాయన గౌడ్ మాట్లాడుతూ పదవీకాలం ముగిసిన ప్రజల్లో ఉండి సేవలు అందించాలని సూచించారు.నిస్వార్థంగా సేవలు అందించి ఇతరులకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మ ణచందా మండల మాజీ ఎంపీపీ సరికెలా గంగన్న, భాజపా సోన్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అశోక్, నాయకులు నరేష్, నరసయ్య, బిజెపినాయకులు పాల్గొన్నారు.

## రెండు రోజులు బంద్

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** ఈనెల 15, 16 తేదీలలో వ్యవసాయ మార్కెట్ ఖరీదులు నిలుపుదల కానుంది. నిజామాబాద్ మార్చంట్ అసోసియేషన్ సభ్యులు యాదగిరి గుట్ట వెళుతున్నందున 15, 16 సోమ, మంగళవారాలు వ్యవసాయ మార్కెట్ శ్రద్ధానంద్ గంజ్ ఖరీదులు ఉండవని రైతులు గమనించగలరని మార్కెట్ కమిటీ మేనేజర్ ప్రకటన ద్వారా తెలిపారు.

# నా ట్రాక్టర్ నాకు వెతికి పెట్టండి మహాప్రభో

**ట్రాక్టర్ అపహరించి రెండు నెలలు గడుస్తున్నా ఆచూకీ కనిపెట్టని పోలీసులు**

**కుటుంబంతో సహా రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేసిన పేద రైతు**

**పోలీస్ కార్యాలయాల చుట్టూ చెప్పులురిగేలా తిరిగిన వైనం**



**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** ఆ ట్రాక్టర్ నడిపితే గాని ఆ పేద రైతు కడుపు నిండదు, రెక్కలు ముక్కలు అయ్యేలా కష్టపడి పైసా పైసా కూడా పెట్టుకుని ఉన్న కాస్త భూమి అమ్ముకొని కుటుంబాన్ని పోషించుకునేందుకు ట్రాక్టర్ కొనుక్కుంటే అధి కాస్త గుర్తు తెలియని దుండగులు అపహరించుకు పోయారని ఒక పేద రైతు తన ఆవేదనను వ్యక్తం చేస్తున్నాడు. సుల్తానాబాద్ మండలంలోని కదంబ పూర్ గ్రామానికి చెందిన గోస్కుల ఓదెలు కూలి నాలి చేసుకుని కడుపు కట్టుకొని పైసా పైసా కూడా పెట్టి తనకున్న కాస్త భూమి సైతం అమ్మి కుటుంబ పోషణకై ట్రాక్టర్ కొనుగోలు చేశాడు. ట్రాక్టర్ నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నా ఓదెలు జీవితంలో గుర్తు తెలియని దుండగులు విషాదాన్ని నింపారు. మే 30వ తారీఖున ఎప్పటిలాగే తన ట్రాక్టర్ తో పొలం పనులు చేసుకుని వచ్చి రోజులాగే తన ఇంటి పరిసరాల్లో ట్రాక్టర్ను నిలిపి తన భార్యకు ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో కరీంనగర్ ఆసుపత్రికి తీసుకెళ్లాడు. ఆస్పత్రి నుండి ఇంటికి తిరిగి వచ్చేసరికి ట్రాక్టర్ కనిపించకపోవడంతో ఆందోళనకు గురై గ్రామంలో వాడ వాడనా కలియతిరిగాడు. అయినా ట్రాక్టర్ ఆచూకీ తెలియకపోవడంతో స్థానిక సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు చేసి సుమారుగా రెండు నెలలు గడుస్తున్న ట్రాక్టర్ ఆచూకీ కనిపెట్టడంలో పోలీసులు శ్రద్ధ చూపడం లేదనితన ఆవేదనను వెళ్లిబుచ్చాడు. ఇటు సుల్తానాబాద్ పోలీస్ కార్యాలయం చుట్టూ అటు పెద్దపల్లి ఏసీబీ కార్యాలయం చుట్టూ, చివరికి సిపి కార్యాలయం చుట్టూ చెప్పులురిగేలా తిరిగిన ఫలితం లేదని తెలిపాడు. సర్కిల్ ఇన్స్పెక్టర్ దగ్గరికి వెళ్తే సబ్ ఇన్స్పెక్టర్ దగ్గరికి, ఏసిపి దగ్గరికి వెళ్తే సిపి దగ్గరికి, సీపీ దగ్గరికి వెళ్తే ఎస్సై దగ్గరికి వెళ్లి కలువమని తిప్పుతూనే ఉన్నారని కన్నీటి పర్యంతం అయ్యాడు. వరి నాటు సీజన్ మొదలు కావడంతో ట్రాక్టర్ లేకపోవడంతో తనకు దొరికే కాస్త ఉపాధి సైతం కోల్పోవడం జరిగిందని అన్నాడు. ట్రాక్టర్ నడుపుతూ జీవనం గడిపే ఓదెలు ఫస్ట్ నుంచే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశాడు. తన భార్య ముగ్గురు కూతుర్లు ఒక కొడుకుతో రోడ్డున పరిస్థితి ఏర్పడిందని ఇకనైనా అధికారులు శ్రద్ధ చూపి తన ట్రాక్టర్ తాను వెతికి ఇస్తే రుణపడి ఉంటానని ఓదెలు అధికారులను వేడుకుంటున్నాడు.

# రోటు వెయిటర్ దొంగ అరెస్ట్



**ప్రజాపక్షం/ సుల్తానాబాద్ :** సుల్తానాబాద్, వ్యవసాయ పనులకు వినియోగించే రోటు వెయిటర్ను దొంగలించి పోలీసులకు అడ్డంగా దొరికిపోయాడు మాజీ దొంగ. పోలీసుల కథనం ప్రకారం శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో సిఐ సుబ్బారెడ్డి వివరాలను వెల్లడించారు. ఓదెల మండలం కొలనూరు గ్రామానికి చెందిన జంగా తిరుపతి రెడ్డి పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో 10 ఎకరాల వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని అలాగే కొలనూరు లో 10 ఎకరాల భూమిని సాగు చేస్తూ జీవిస్తున్నాడని నిత్యం వ్యవసాయ పనులకు సుల్తానాబాద్లో నివసిస్తూ తిరుపతిరెడ్డి రాకపోకలు సాగిస్తుండగా సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామంలో తొగరి అశోక్ వ్యవసాయ భూమి వద్ద శక్తిమాన్ కంపెనీకి చెందిన లక్ష పదివేల రూపాయల రోట్ వెయిటర్ కనిపించడంతో దొంగ లించాలనే ఆలోచన రాగ కొత్తపల్లిలో ఉన్న తన ట్రాక్టర్ ను సుద్దాల గ్రామానికి తీసుకువచ్చి అశోక్ వ్యవసాయ పొలంలో ఉన్న రోటు వెయిటర్ ను ట్రాక్టర్కు తగిలించుకొని వెళ్లాడని సీఐ వివరించారు శనివారం పోలీసులు మండల కేంద్రంలోని వడ్డెరకాల అని సమీపాన వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ట్రాక్టర్ కు రోటు వెయిటర్ తగిలించుకొని వెళుతున్న తిరుపతిరెడ్డి అనుమాన స్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని విచారించి కేసు నమోదు చేసుకొని చోరీకి పాల్పడినట్లు నిర్ధారణ కావడంతో రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. తిరుపతి రెడ్డిని అదుపులోకి తీసుకునేందుకు కృషిచేసిన ఎస్సైలు శ్రవణ్ కుమార్ నరేష్ ఏఎస్ఐ తిరుపతి కానిస్టేబుల్ రమేష్ లను ఎస్సై అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/ ముత్తారం :** ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామ పంచాయతీ ఆవరణ ముందు గల అడవి శ్రీరాంపూర్ నుండి ముత్తారం వెళ్లే ప్రధాన రహదారిపై శనివారం ద్విచక్ర వాహనంను టాటా ఎసి ట్రాలీ ఢీకొట్టింది. ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయిన క్రమంలో టిఎస్ 08 ఎయు 3088 నెంబర్ గల టాటా ఎసి ట్రాలీ ఆటో వెనుక వస్తున్న బైక్ను ఢీకొట్టింది. దీంతో ద్విచక్ర వాప నంపై వస్తున్న కాల్వశ్రీరాంపూర్ మండలం రాతిపల్లి గ్రామానికి చెందిన దుగ్యాల కార్తీక్ కాలుకు త్రీవ గాయం అయ్యింది. స్థానికులు సహాయంతో అంబులెన్స్లో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ఇదే విషయంపై ముత్తారం ఎస్సైని వివరణ కోరగా ఈ సంఘటనపై పోలీస్ స్టేషన్ లో ఎలాంటి ఫిర్యాదు రాలేదని ఎస్ఐ మధుసూదన్ రావు తెలిపారు.




# విద్యార్థులు వ్యవసాయంపై అవగాహన కలిగి ఉండాలి

**సెయింట్ మేరీస్ కరెస్పాండెంట్ శౌరెడ్డి**



**ప్రజాపక్షం/ సుల్తానాబాద్ :** మనదేశం ముఖ్యంగా వ్యవసాయ ఆధారిత దేశం అని, విద్యార్థులు విద్యార్థి దశ నుండే వ్యవసాయం పై అవగాహన కలిగి ఉంటే ముమ్ముందు ఎన్నో నూతన ఉత్పత్తులకు కారణ భూతులవుతారని సుల్తానాబాద్ సెయింట్ మేరీస్ కరెస్పాండెంట్ హెచ్ఎం ఫాదర్ కాసు శౌరెడ్డి పేర్కొన్నారు. సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి గ్రామంలోని పొలాలలో ఫాదర్ శౌరెడ్డి, ఉపాధ్యాయినిలు రజిత, జవేరియాల ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఒక రైతు వరి ధాన్యం పండించడానికి అవలంభించే పద్ధతులను స్వయంగా విద్యార్థులకు వివరిస్తూ వారితో పంటపొలాలలో పొలంపనులు చేయిస్తూ అవగా హనకల్పించారు. ఈ సందర్భంగా ఫాదర్ శౌరెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రపంచానికి వెన్నెముక వంటివారని, రైతును రాజు అనేకంటే చక్రవర్తి అని సంభోధిస్తే సరైన పిలుపు అని అన్నారు. వ్యవసాయం చేస్తూ రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందులు, నీటి ఎద్దడి, చీడపీడలు అన్నారు. జూలై నెలలో వర్షాలు కురిసి నప్పుడు వంటలు వేస్తారని, వర్షాలు బాగా కురుస్తే పంటలు బాగా పండుతాయని లేని ఎడల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. వర్షానికి ప్రత్యామ్నాయంగా బోరుబావులు, కెనాల్ వాటర్, బావుల పైన ఆధారపడతారన్నారు. తమ పిల్లలను చదివించడంకోసం రైతులు పొల్లాల్లో పడుతున్న కష్టాలను కళ్లారా చూపించడం ముఖ్యఉద్దేశమన్నారు. అతేకాకుండా విద్యార్థులు చదువుల్లోడాక్టర్, ఇంజనీర్, లాయర్ అన్న అతికొద్ది కోర్సులనే కాకుండా వ్యవసాయం పై కూడా ఆసక్తి కలిగి ఉంటే ముమ్ముందు ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించి గొప్ప వ్యవసాయ సైంటిస్టుగా ఎదిగి రైతులకు అండగా నిలుస్తారన్న సదుద్దేశంతోనే నేటి కార్యక్రమం చేపట్టామని ఇందుకు సహకరించిన రైతులకు, ఉపాధ్యాయినిలకు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థిని శశికావ్య మాట్లాడుతూ :వ్యవసాయం అనేది మానవ నాగరికత, మనుగడకు అనేక లాభాలను కలిగి ఉన్నాయి. వ్యవసాయం అనేది రైతులకు వెన్నెముక మంటిది. రైతులే లేకుంటే మనమే లేము. రైతుల వల్లనే మనం బ్రతుకుతున్నాము. రాత్రనకా, పగలనక చాలా కష్టపడి రైతులు మనకొసం ఆహారధాన్యాలను పండిస్తున్నారు. అందుకే వారికి మనం ప్రత్యేక గౌరవం ఇవ్వాలి. విద్యార్థి సంజయ్ మాట్లాడుతూ :రైతులు ఒక పద్ధతిద్వారా మొక్కలను, జంతువులను పెంచి నిర్థిష్టమైన పద్ధతిలో ఆహారాన్ని ఉత్పత్తి చేయడాన్నే వ్యవసాయం అటారు. రైతులు ఎంతో కష్టపడి మనకోసం లాభాపేక్షలేకుండా ఆహారాన్ని ఉత్పత్తి చేస్తున్నారు. భారత దేశంలోని సారవంతమైన భూముల్లో ఎన్నోరకాల వంటలు వండుతాయి. రైతులు పంటలు పండించడం ద్వారా ప్రపంచంలోనే ఆహారకొరత లేకుండా ఉంటుంది. రైతులు లేకపోతే దేశంలో ఆకలిఛావులతో మిగిలిపోతుంది. కాబట్టి వీలైనంతలో రైతులకు పంటలు పండించడంలో సహాయంచేయాలి. విద్యార్థి గౌరవ్ మాట్లాడుతూ వ్యవసాయం అనేది దేశానికి వెన్నెముకవంటిది. మనదేశంలో మొట్టమొదటి స్థా నాన్ని ఆక్రమించుకున్న ఉద్యోగం వ్యవసాయం. మన దేశంలో రబీ, ఖరీఫ్ అనే రెండు రకాల పంటలు వేస్తా రు. చాలా ముఖ్యమైన పంటల్లో వరి, మొక్కజొన్న, గోదుమలు, చిరుధాన్యాలు. మొట్టమొదటిగా వ్యవసాయం అనేది దేశానికి వెన్నెముక వంటిది అన్నాము, దానికి కారణం ముఖ్యంగా రైతులలు అని తెలిపాడు. సంపత్(ఐతరాజుపల్లి)మాట్లాడుతూ :వ్యవసాయమనేది చాలా కష్టసాధ్యమైన పని. వ్యవసాయం చేయాలం టే నీళ్లు, కరెంటు, కాలంసరిగా ఉండాలి. పంటబాగా పండాలంటే మందుబస్తాలు ఉండాలి, ఈ మధ్య మం దుబస్తాలరెట్లు మండిపోతున్నాయి. ముఖ్యంగా సరిపడా పెట్టుబడికోసం డబ్బులు ఉండాలి. రైతుల కష్టాలు చిన్నారులు వడకుండా ఉండాలంటే ముఖ్యంగా చదువుకొని మంచి జాబ్ చేసుకోవడమే కాకుండా రైతులకు తమవంతుగా సహాయసహకారాలు అందించాలి.ఈ కార్యక్రమంలో పాఠశాల డ్రైవర్ తోటపల్లి సంతోష్, ఉపాధ్యాయినిలు ఎస్. రజిత, జవేరియా, రైతు సంప త్‌లతోపాటు సుల్తానాబాద్ సెయింట్మేరీస్ ఇంగ్లీష్మీడి యా పాఠశాలఎనిమిదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులు రైతుకూలీలు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో రోగాలు దరిచేరవు : నరేందర్



**ప్రజాపక్షం /రామగిరి :** పరిసరాల పరిశుభ్రత తో రోగాలు దరి చేరవని జిల్లా పరిషత్ సీఈవో నరేందర్ అన్నారు.శనివారం రామగిరి మండలంలోని సుందిళ్ళ గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న స్పెషల్ శానిటేషన్ ప్రోగ్రాం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వర్షాకాలం నేపథ్యంలో ఇంటి బయట ప్లాస్టిక్ బాటిల్స్కొబ్బరి బోండాలలో పాత టైర్లు లలో, ఇతర ప్రదేశంలో మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నిరు నిల్వ ఉంటే దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా ప్రాణాంతకమైన వ్యాధులు వస్తాయని అన్నారు. గ్రామాల్లో మురికి కాలువలు శుభ్రంగా ఉంచాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సిబ్బందికి సూచించారు. గ్రామంలో హెల్త్ క్యాంపు కండక్ట్ చేయాలని వైద్యాధికారికి సూచించారు. ఇంటింటికి వెళ్లి పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శైలజ రాణి, మండల వైద్యాధికారి ప్రదీప్, గ్రామ కార్యదర్శి పురెల్లిఆకాష్, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్స్ తదితరున్నారు.

## అల్లిపూర్ గ్రామంలో ఫీవర్ సర్వే



**ప్రజాపక్షం/ సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలో జ్వరంతో ఎక్కువమంది బాధపడుతూ ఉండడంతో స్పందించిన వైద్య ఆరోగ్యశాఖజిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో ఐదు టీములతో గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్,ఫీవర్ సర్వే నిర్వహించారు.నీరు నిలువ ఉన్న ప్రదేశాలను గుర్తించి అక్కడ ఆయిల్ బాల్స్,దోమలు ఎక్కువగా ఉన్న ప్రదేశాలను గుర్తించి అక్కడ ఫాగింగ్ చేయడం జరిగిందని అన్నారు. సోమవారం రోజున గ్రామంలో ప్రత్యేక మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందితెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్ ప్రమోద్ కుమార్,సీజనల్ వ్యాధుల ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ అనుదీప్, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, ఎంపీఓ ఫయాజ్ అలీ, ఆరోగ్య శాఖ సూపర్వైజర్లు ఏఎన్ఎంలు గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఆశలు పాల్గొన్నారు.

## విష జ్వరంతో బాధపడుతున్న ప్రజలను పరామర్శించిన నల్ల

**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట అల్లీపూర్ గ్రామస్థులు విష జ్వరాలతో బాధపడుతున్న తరుణంలో స్థానిక సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులను భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నల్ల మనోహర్ రెడ్డి పరామర్శించారు. అనంతరం జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ తో మాట్లాడి వారి బాగోగులు చూడాలని,గ్రామంలో పూర్తిస్థాయిలో శానిటేషన్ నిర్వహించాలని,ఆ గ్రామంలో మెడికల్ క్యాంప్ నిర్వహించాలని లేని పక్షాన రెండు రోజుల వ్యవధిలో తాను ప్రైవేట్ ఆసుపత్రి వారి సహకారంతో అదే గ్రామంలో మెడికల్ క్యాంప్ నిర్వహిస్తానని నల్ల మనోహర్ రెడ్డి తెలిపారు.

